# దేవుళ్లు కూడా . . .

దోచేసిన వెలుగు సంపదలు
వీధుల్నిండా పారుతున్నాయి
లేదనే ధైర్యాన్ని పీకేసి
కావల్సినంత కాజేసిన రసీదు డబ్బులు
రెండర్థాల పాటలై – నానార్థాల డాన్సులై
దాదాల అరుపులై – అరాచకాలై
అన్ని వేపులా రాళ్లు రువ్వుతున్నాయి
వీధి వీధికీ మలుపు మలుపుకీ
షోకేసులో వస్తువుల్లా చిత్ర విచిత్ర వేషాల్లో దేవుళ్లు
ధరల సూచీలా ఎంత ఎత్తుకి ఎదిగినా
భక్తి భావం కత్తిరించబడ్డ రూపాయే అవుతోంది
కళ్లముందే కాలుష్యం శవమై తేలుతోంది
పూజ సంగతి దేవుడెరుగు
పూజ రోజులొచ్చాయంటే
తమ రోజులే దగ్గర పడ్డాయని
దేవుళ్లే అనుకోవల్సొస్తోంది